# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

- పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక,గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం



శనివారం | 11 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5



# రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు

- రైతు భరోసా క్రింద ప్రతి ఎకరానికి పన్నెండు వేలు ఇస్తున్నాం
- రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు
- ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో, ప్యాక్స్ గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో

పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పాలేరు ఆర్.సి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ

మిగతా 2 లో...



# నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు

మిగతా 2 లో...

# ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం వార్షికోత్సవ వేడుకలు విద్యా ఉత్సాహం,సాంస్కృతిక వైభవం, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు,అధ్యాపక వర్గం, కళాశాల సిబ్బంది,ఆహ్వానిత అతిథులు పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ ఎస్, జిల్లా అటవీ అధికారి, ఖమ్మం హాజరయ్యారు.అలాగే జిల్లా ఉపాధి అధికారి మాధవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు మరింత గౌరవాన్ని చేకూర్చారు.ఈ సందర్భంగా సిద్ధార్థ విక్రమ్ సింగ్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, సుస్థిర భవిష్యత్తు

మిగతా 2 లో...

# స్నేహితుడి పుట్టినరోజున ప్రాణం తీసిన ఈత సరదా....

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో, స్నేహితులతో సరదాగా ఈత కొట్టేందుకు సాగర్ కాలువలో దిగి పదో తరగతి చదువుతున్న ఓ బాలుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఏదులాపురం మున్సిపాలిటీ ఏదులాపురం గ్రామానికి చెందిన పుట్టబంతి నాగయ్య ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. నాగయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు పుట్టబంతి రామకృష్ణ (16) ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో

మిగతా 2 లో...



## ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

నిర్మాణంలో యువత పాత్ర గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. సమాజాభివృద్ధిలో యువత,ముఖ్యంగా యువ మహిళలు,కీలక పాత్ర పోషించగలరని ఆయన పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.కార్యక్రమంలో భాగంగా విద్యా రంగం, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థినులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు ప్రదానం చేయబడినవి. విద్యార్థినుల ప్రతిభ,కృషి, అంకితభావాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ముఖ్య అతిథి ప్రసంగం విద్యార్థినులు, అధ్యాపక వర్గంపై గొప్ప ముద్ర వేసింది.ప్రముఖ అతిథుల సమక్షం మరియు ప్రతిభావంతులైన విద్యార్థినుల సత్కారం ఈ వేడుకలను మరింత సార్ధకంగా,స్మరణీయంగా మార్చాయి.కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థినులు సిద్ధార్థ విక్రమ్ సింగ్,ఐఎఫ్ ఎస్ కి జిల్లా ఉపాధి అధికారి మాధవి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వార్షికోత్సవ వేడుకలు కళాశాల యొక్క విద్యా ప్రావీణ్యం, మహిళా సాధికారత,యువతాభివృద్ధి,పచ్చదనం–ప్రకాశవంతమైన భవిష్యత్తు నిర్మాణం పట్ల నిబద్ధతను ప్రతిబింబించాయి.

## జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి...)

కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## స్నేహితుడి పుట్టినరోజున ప్రాణం తీసిన ఈత సరదా....

(మొదటి పేజీ తరువాయి...)

పదో తరగతి చదువుతున్నాడు. పదో తరగతి ఇంకో పరీక్షలు రాయాల్సి ఉంది. శుక్రవారం తన స్నేహితుడి పుట్టిన రోజు ఉండటంతో అందరూ కలిసి సరదాగా మున్సిపాలిటీ మద్దులపల్లి సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు వచ్చారు. రామకృష్ణతో పాటు మరో అయిదుగురు సాగర్ కాల్వలోకి దిగి ఒడ్డున ఈత కొడుతున్నారు. ఈ క్రమంలో రామకృష్ణ కొద్దిగా లోతుకు వెళ్లడంతో ఒక్కసారిగా మునిగిపోయాడు. మృతుని వెంట వచ్చిన స్నేహితులు ఎవరికీ ఈత రాకపోవడంతో రామకృష్ణను కాపాడలేకపోయారు. కొద్దిసేపట్లోనే రామకృష్ణ పూర్తిగా నీళ్లలో మునిగి గల్లంతయ్యాడు.

# రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో అన్ని వర్గాల వారికి, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అన్న మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంటకు ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని,సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొన్నామని, ఇకముందు కూడా కొంటామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రజా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు.



రైతులు పండించిన పంట నిల్వ ఉంచాలంటే వాటికి గోదాముల అవసరమున్నదని, సొసైటీ ద్వారా వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో రెండు గోదాములు చేగొమ్మలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను రాబోయే కొద్ది రోజుల్లోనే ఇస్తామని, మూడు, నాలుగో విడతలలో కూడా అర్హులైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లులు ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం కట్టిన ఇంటి లెవెల్ కు అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించుకున్న రెండు గోదాములు నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. 2 గోదాములు ప్రారంభించు కోవడంతో రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ జిల్లాలో పెరిగి, జిల్లాలో పండించిన పంటకు స్టోరేజ్ వెసలుబాటు వచ్చిందని, వేరే జిల్లాలపై ఆధారపడకుండా సీజన్ కు ముందు గోదాములు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి,లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫినిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు,17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు,24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు,30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు.జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్నిసహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు,హౌజింగ్ ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## రజబ్ అలీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సిపిఐ పుటాని తండా గ్రామశాఖ నాయకులు బానోతు నాగేశ్వరరావు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం పుటాని తండ గ్రామపంచాయతీలో కామ్రేడ్ మహమ్మద్ రజబ్ అలీ 30 వ వర్ధంతిని ఘ నంగా నిర్వహించి వారి చిత్రపటమానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ సిపిఐ నాయకులు బానోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఆనాటి కాలంలో ఏకతాటిగా ఆరుసార్లు శాసనసభ్యులుగా సుజాతనగర్ నియోజకవర్గంలో ప్రజల కోసం సుదీర్ఘంగా పనిచేశారన్నారు. ప్రజల భూమి, భుక్తి కోసం సుదీర్ఘ పోరాటాలు చేసి విజయం సాధించారన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలతో ఆప్యాయతగా పలకరించేవారని గుర్తించా రు. సొంత ఇల్లు లేని సుదీర్ఘ జీవితం గడిపిన నాయకుడు రజబ్ అలీ అని గుర్తు చేశారు. రజబ్ అలీ ఆశయ సాధన కోసం గ్రామ ప్రజలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎంపీటీసీ గుగులోతు కనకమ్మ, మాజీ ఉపసర్పంచ్ భూక్యా బాలాజీ,గ్రామ నాయకులు,భూక్య రమేష్ గుగులోతు సురేష్, నూనావత్ బోడకా గుగలోతు రవి గుగలోతు హరి, దిలీప్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సైకిళ్లు పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల నందు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అమ్మ ఫౌండేషన్ ద్వారా మంజూరైన సైకిళ్ళను, శుక్రవారం వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది,. ఈ సందర్భంగా సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లలను అనేక విధాలుగా ప్రోత్సహిస్తుందని, పిల్లలకు ఉచితంగా బుక్స్, యూనిఫాము, మరియు, అనేక విధాలుగా ప్రభుత్వం ప్రోత్సాహాలు అందిస్తుందని కాబట్టి పిల్లలు అందరూ చక్కగా చదువుకొని ,ఉన్నత శిఖరాలకు నిర్వహించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, మరియు గ్రామ పాలకవర్గ సభ్యులు, పాఠశాల వివిధ హోదాలలో ఉన్న సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# డిసియంఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భాగం, పుర చైర్మన్ ధరావత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి





**కల్లూరు, ఏప్రిల్ 10: ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చంద్రుపట్ల, లక్ష్మీపురం , గ్రామంలో ఐకెపి సెంటర్, ఆధ్వర్యంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సకారంతో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలు హనుమ తండా, ముచ్చవరం గ్రామంలో శుక్రవారం ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ , పురపాలక సంఘం చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రైతుబంధు రైతు బీమా ఏ గ్రేడ్ ధాన్యానికి బోనస్, ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రోత్సాహం అందించిన ఏకైక ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని రైతుల సంక్షేమం సంకల్పమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతే రాజుగా లక్ష్యసాధనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా రైతులకు విద్యుత్ భూమి పన్ను లేకుండా, రైతు పొలానికి పెట్టుబడి కింద ఉచితంగా రైతు భరోసా, పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో క్వింటాకు రూ,500 రూపాయలను అందించి రైతుల కష్టానికి ప్రతి ఫలంగా రైతే రాజుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. అనంతరం కల్లూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యొక్క ఆలోచనల మేరకు రైతులకు అందుబాటులో ప్రతి సెంటర్ లోనూ గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యము వర్షాలు వస్తే ముందస్తుగా గింజ తడవకుండా రైతన్నకు ఎటువంటి ఇబ్బంది లేకుండా టార్పాలిన్ పట్టాలను ముందస్తుగానే స్టాక్ పెట్టి రైతులకు సొసైటీల ద్వారా అందుబాటులో ఉన్నాయని సకాలంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకొని లాభ పొందాలని సూచించారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అని అన్నారు. ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మహిళా వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు తాహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు,కల్లూరు టు మహిళా ఆర్ ఐ సుజాత , కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు,నాయకులు ఖమ్మం పాటి వీరస్వామి, యాసా శ్రీ కాంత్, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ భూక్యా రవీంద్రబాబు, ముచ్చవరం గ్రామ మహిళా సర్పంచ్ శీలం కోటేశ్వరమ్మ జమలయ్య, ఉప సర్పంచ్, వైకంటి శ్రీనివాసరావు, రాళ్ల బంజరు ఉప సర్పంచ్ భూక్యా కృష్ణ, చంద్రుపట్ల మహిళా సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ , ప్రసాదు, లింగబోయిన పుల్లారావు, ఐకెపి మహిళ సభ్యురాళ్ళు భూక్యా సంధ్యారాణి , భానోత్ సరిత, హనుమాతండా ధాన్యం కొనుగోలు కేంద్రం డిసిఎంఎస్ ఇంచార్జ్ భానోత్ లాల్ సింగ్, చెన్నూరు సొసైటీ సీఈవో, పోచవరం సొసైటీ సీఈవో సిబ్బంది, ఆయా గ్రామాల సెక్రటరీలు జిపిఓలో ఏఈఓలు సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లి తిరుపతి సూపర్ లగ్జరీ బస్సు చార్జీల తగ్గింపు



**సత్తుపల్లి ఏప్రిల్10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నుండి తిరుపతి వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు చార్జీల ను తగ్గించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రాలో తిరిగే సూపర్ లగ్జరీ బస్సులకు, ఆంధ్ర సెక్టార్ లో 16 నుండి 40 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.గుంటూరు తిరుపతి మధ్య 18 శాతం (రూ.110), చిలకలూరిపేట తిరుపతి మధ్య19 శాతం(రూ100), ఒంగోలు తిరుపతి మధ్య 22%(రూ30), నెల్లూరు తిరుపతి మధ్య 24%(రూ20), నాయుడుపేట తిరుపతి మధ్య 33%(రూ30), శ్రీకాళహస్తి తిరుపతి మధ్య 40 శాతం (రూ 20) రాయితీ ప్రకటించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. కావున సత్తుపల్లి డిపో పరిధిలోని తిరుపతి వెళ్లే భక్తులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లక్ష్యంతో ఖమ్మం సాయి మారుతి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రతినిధులు వితరణ చాటుకున్నారు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్కే రఫీ కాస్మోటిక్ డెంటల్ సర్జన్ హెచ్ విశ్వనాథ్ సౌజన్యంతో జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు పరీక్ష లను సౌకర్యవంతంగా రాసుకునేందుకు వీలుగా ఈ ప్యాడ్లు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భూక్య చిన్నయ్య నాయక్ చేతుల మీదగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సాయి మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఖమ్మం పరిసర ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తుంది. అంతేకాకుండా పేద విద్యార్థులకు అండగా ఉండడం అభినందనీయం. పాఠశాల లో చదివే విద్యార్థులకు ఈ సహాయం అందడం పట్ల వారికి సర్పంచ్ కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టీ యస్ ర్ మూర్తి ఉపాధ్యాయులు,గుర్రం కేశవరావు,పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్కు వాటర్ డిస్పెన్సర్ వితరణ



**కారేపల్లి,ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడులో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(హెల్త్ సబ్ సెంటర్)కు బాజుమల్లాయిగూడెం గ్రామ నివాసి సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) పోతుల శ్రీధర్ తన తాతయ్య పోతుల నారాయణ జ్ఞాపకార్థం ఎలక్ట్రిక్ వాటర్ డిస్పెన్సర్ వితరణగా ఇచ్చారు. సీఐ శ్రీధర్ తండ్రి పోతుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సబ్ సెంటర్ సిబ్బందికి శుక్రవారం అందజేశారు. సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ఆసుపత్రులలో రోగులు,సందర్శకులు,సిబ్బందికి సురక్షితమైన త్రాగునీటిని అందించడానికి వాటర్ డిస్పెన్సర్ఎంతగానో ఉపయోగపడుతుందనే ఉద్దేశం తో అందజేసినట్లు పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారి అవసరాన్ని బట్టి చల్లని,గోరువెచ్చని,సాధారణ నీటిని అందించే వీలుగా డిస్పెన్సర్ పనిచేస్తుందన్నారు. తాను పుట్టి పెరిగిన స్వగ్రామానికి సామాజిక సేవలో భాగంగా వైద్య సిబ్బంది సూచన మేరకు డిస్పెన్సర్ వితరణగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బంధం జ్యోతిలక్ష్మి,ఎంఎల్ హెచ్పి కళ్యాణి,ఏఎన్ఎం ఉష, గ్రామస్తులు దుబ్బాక్కుల శేఖర్,పోతుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

- హాజరైన నాలుగో డివిజన్ కౌన్సిలర్ బోయిన కుమారి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ నాలుగవ డివిజన్ అంగనబడి కేంద్రాల్లో చిన్నపిల్లల పోషకాహారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాలుగవ డివిజన్ కౌన్సిలర్ బోయిన కుమారి పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్నపిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ఎటువంటి ఆహారం అందించాలి, అలాగే పిల్లలు యొక్క ఎత్తు మరియు బరువు కొలవడం నిర్వహించారు. నాలుగో డివిజన్ కౌన్సిలర్ బోయిన కుమారి మాట్లాడుతూ, అంగనబడి కేంద్రాల్లో చిన్నపిల్లల పోషకాహారం ఎంతో ముఖ్యమైనదని, పిల్లల శారీరక, మానసిక, అభివృద్ధికి సరైన ఆహారం అవసరం అన్నారు. అంగన్వాడి ద్వారా పిల్లలకు సమతూల్య ఆహారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుంది అన్నారు. పిల్లలకు స్వచ్ఛమైన తాజా ఆహారం ఇవ్వాలని, చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలని, జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ లాంటివి తగ్గించాలని ఆమె తల్లిదండ్రులకు పలు సూచనలు తెలియజేశారు. అంగనవాడి ద్వారా చిన్న పిల్లలకు సరైన పోషకాహారం అందించడం వల్ల వారు ఆరోగ్యంగా, తెలివిగా ఎదుగుతారు అన్నారు. తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగనబడి టీచర్ ఉమా, యువజన కాంగ్రెస్ నాయకుడు బోయిన సాయి యాదవ్, నాలుగవ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

# తల్లి పిల్లల ఆరోగ్యం కోసం పోషన్ పక్వాడ కార్యక్రమం సిడిపిఓ నిర్మల జ్యోతి

- వెన్నవల్లి గ్రామపంచాయతీలో పోషన్ పక్వాడ కార్యక్రమం





**కల్లూరు, ఏప్రిల్ 10: ప్రజా జ్యోతి** కల్లూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి అధ్యక్షతన మండల కేంద్రం వెన్నవల్లి గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఈనెల 09 తేదీ నుంచి 23వ తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తల్లులకు తల్లిపాల ఆవశ్యకత గురించి 1000 రోజుల ప్రణాళికలో భాగంగా గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాలు నిండు వరకు వెయ్యి రోజులపాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు తల్లిపాల ప్రాముఖ్యత, పోషక పదార్థాలు, అందించే పద్ధతులు, శిశు మేధో వికాసం, పిల్లల సమగ్ర అభివృద్ధి పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం గర్భిణీలకు బాలింతలు చిన్నారులకు అందించే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ 11 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సర్పంచ్ ఖమ్మం పాటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు నిడమనూరు ఝాన్సీ, మరసకట్ల కమల కుమారి, అంగన్వాడి సిబ్బంది, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో ప్రవేశాలకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి



**కారేపల్లి,ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు పిలుపునిచ్చారు. సింగరేణి మండల పరిధిలోని బొక్కల తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది.ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు.అదేవిధంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని గుర్తుకు చేశారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి 21 రకాల వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదేవిధంగా అల్పాహారం కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, కోమట్ల గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగిలాల్ ఉపాధ్యాయులు రజిని కుమారి శుక్క, ఎమ్మార్పీస్ సిబ్బంది మోతిలాల్, విజయ్, కుమార్,పరమేష్,రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా

- **యదేచ్ఛగా సాగుతున్న వైనం తనిఖీ చేసిన అధికారులు**



**వేంసూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** మండలం శివారు గ్రామంలో రేషన్ బియ్యం వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుంది తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సన్న బియ్యం ఇప్పుడు ఆంధ్ర వ్యాపారుల చేతిలోకి వెళ్తున్నాయి ప్రభుత్వం ఫ్రీగా ఇస్తున్న బియ్యం వ్యాపారులకు 13 రూపాయలకు అమ్ముతున్నారు శివారు గ్రామాల్లో ఇది ఎక్కువగా కొనసాగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు దుద్దెపూడి సదరు డీలర్ వినియెగదారుల దగ్గర తానే స్వయంగా కొని అమ్ముతున్నట్లు గ్రామస్తులు చెప్పకొచ్చారు ఈ విషయం అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లమని అధికారులు తనిఖీ చేసి డీలర్ పై కేసు న మోదు చేశారు అధికారులు చర్యలు తీసుకుని రేషన్ బియ్యాన్ని వ్యాపారులు పాలు కాకుండా ప్రజలకు అందె విధంగా చూడాలని అక్కడ స్థానికులు చెప్పుకోచ్చారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చింతకాని ఏప్రిల్ 10ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ డైరెక్టర్ & మాజీ జడ్పిటిసి కూరపాటి తిరీష.మరియు నాగిలిగొండ గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మావతి. ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చింతకాని మాజీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, నాగలిగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ గడ్డం శ్రీను, కొనకంచి మధుసూదన్, పంది వీరభద్రం,మురళి,రైతులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రజబ్ అలీ 30వ వర్ధంతి వేడుకలు

- **రజబ్ అలీ విగ్రహాలకు, ఘనంగా నివాలు**



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి**

కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ రజబ్ అలీ పోరాట స్పూర్తితో బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలనీ,నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు,జిల్లా కార్యదర్శి దండి.సురేష్ లు పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ రజబ్ అలీ 30వ వర్ధంతి శుక్రవారం పాపటపల్లి,చిమ్మపూడి,కోయచలక,పంగిడి, ఈర్లపూడి,పుటానీ తండా గ్రామాలలో రజబ్ అలీ విగ్రహాలకు,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాపటపల్లి,చిమ్మపూడి గ్రామాలలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ రజబ్ అలీ ఖమ్మం నుండి ఒకసారి, సుజాత నగర్ నుండి 4 సార్లు వరుసగా యం.ఎల్.ఏ అయిన కనీసం ఉండడానికి ఇల్లు కూడా కట్టుకోవాలనీ కానీ, ఆస్తులు సంపాదించుకోవాలని కానీ చూడకుండా అనునిత్యం పేదల పెన్నిధిగా పేరొందిన మహా నాయకుడు అన్ని, ఈ ప్రాంతాలల్లో పేదలకు లక్షల ఎకరాల భూములను, ఇళ్ల స్థలాలను పంచిన ఘనత రజబ్ అలీ గారికే దక్కుతుందని వారు తెలిపారు.జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నిర్మాణంలో అనేక ఆటంకాలు,ఆటుపోట్లు,నిర్బంధాలు,దాడులు,జైలు జీవితాలు ఎదురైన మొక్కహోని దీక్షతో ఒక వైపు పార్టీని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సుపరిపాలన అందించాడనీ, ఆయన స్పూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేసి జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల.జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్.జానిమియా,ఏపూరి.లతాదేవి,జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల.మల్లేష్, పోటు.కళావతి, తాటి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి శాఖమూరి.శ్రీనివాసరావు,చిమ్మపూడి,కోయచలక గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు కోటేరు.నర్సిరెడ్డి, జూల.వెంకటేశ్వర్లు, బలుసుపాటి.శ షయ్య, మద్దంశెట్టి.హనుమంతరావు, సీపీఐ మండల,గ్రామాల నాయకులు ప్రొద్దుటూరు.వెంకటరెడ్డి,వడ్డే.జగనాదరెడ్డి, రజబ్ అలీ గారి కుటుంబ సభ్యులు యం.డి.ఖాజాబీ, మహబూభి,గౌషా బేగం, సలిమా, బానోతు.నాగేశ్వరరావు,ఉషబాబు,కృష్ణారావు,మధు,వంకాయలపాటి.వేణుగాడిచర్ల.సత్యనారాయణ, మోహన్ రావు,విష్ణుమూర్తి,పావురాల.వెంకన్న, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బోయినపల్లి.లక్ష్మణ్ గౌడ్, జోనేబోయిన.పాపయ్యా,ప్రొద్దుటూరు.కోటిరెడ్డి, దొంతు.సత్యనారాయణ, పద్మనాభం,యండపల్లి.నర్సయ్యా,చెరుకూరి. రామారావు,నాగండ్ల భద్రయ్య,పొనగంటి.రామచంద్రయ్య,అప్పని.శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వద్దు

- **అంగన్వాడి సూపర్వైజర్లు రాధమ్మ, దేవేంద్ర**





**కారేపల్లి, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం 1,2 సెంటర్స్ లో, విశ్వనాధపల్లి సెక్టర్ లోని అప్పాయిగూడెం అంగనవాడి పాఠశాల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్నప్రాశన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రోత్ డ్రైవ్ బరువులు, ఎత్తులు తీయటం జరిగినది. అదనపు ఆహారం వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి చిరుధాన్యాలు, పోషణ స్థితి, పెరుగుదల పర్యవేక్షణ అమ్మమ్మ నాన్నమ్మ కథలు ముచ్చట్లు చెప్పడం గురించి.అమ్మమ్మ నాన్నమ్మల అందరికి మీటింగ్ ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు అమ్మమ్మ నానమ్మ కథలు ముచ్చట్లు చెప్పడం వలన పిల్లలకు అనుబంధం పెరుగుతుందని పెద్దలతో సమయం గడపడం వలన భద్రతాభావం ఉంటుందని మానసిక వ్యక్తిత్వ వికాసానికి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని కథల ద్వారా ఆచారాలు, పండుగలు, కుటుంబ చరిత్ర తెలుసుకుంటారని కథలతో ఎక్కువ నీతి తెలుసుకుంటారని, కష్టపడే గుణం నిజాయితీగా ఉండటం ఇతరులకు సహాయం చేయడం మొదలగు సుగుణాలు పిల్లలకు అలవాడతాయని అలాగే చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల కంటిచూపు సమస్యలు, నిద్రలేమి ఏకాగ్రత లోపం, కోపం చిరాకు, వంటి ప్రవర్తన సమస్యలు వస్తాయని మొబైల్ ఫోన్ పిల్లలకి ఇవ్వకూడదని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డే సులోచన, ఉప సర్పంచ్ దూదిపాలా భాస్కర్ రావు, సెక్రెటరీ నరసింహారావు, స్కూల్ టీచర్స్ వి. సుధారాణి, ఎం బీబీ నాంచారి, మంద రాములు, అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం విజయ కుమారి, ఆశా, అంగన్వాడి. ఆయా .కిషోర్ బాలికలు, యూత్ లీడర్స్ సర్పంచ్ దండు ప్రవీణ్, ఉపసర్పంచ్ నాలి సంధ్య,అంగన్వాడి టీచర్ బి. రోజా మని పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి మంత్రి, కలెక్టర్ హామీ





**కల్లూరు, ఏప్రిల్ 10 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ నేతృత్వంలో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం కూసుమంచి ఎమ్మెల్యే కార్యాలయం లో కలిసిన కల్లూరు కాంగ్రెస్ శ్రేణులు కల్లూరు నూతన మున్సిపాలిటీ సమస్యలను గురించి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరుశెట్టిని కలిసి, డంపింగ్ యార్డ్ మరియు సిబ్బంది వేతనాల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందించారు. గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. కల్లూరు నూతన మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడంలో తమ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుల ధారావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం

- **ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ధర్మ రక్షక్ టీం**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి వెంకటగిరి లో స్థానిక తోట జ్యోతి 40 సంవత్సరాలుగా పాఠశాలలో సేవలందించిన సీనియర్ ఉపాధ్యాయురాలు, తోట జ్యోతి పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అనంతరం జ్ఞాపికను అందజేసి



ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జ్యోతి టీచర్ తన బోధనతో అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేశారు,అని కొనియాడారు. క్రమశిక్షణ, నిబద్ధత, విద్యార్థుల పట్ల ప్రేమతో పనిచేసిన ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి ఆమెకి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

- **దళారుల చేతిలో నష్టపోతున్న రైతులు**
- **కొండబోయిన నాగేశ్వరరావు**



**కారేపల్లి, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి:** మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మం డలంలో పత్తి, మిర్చి పంట దెబ్బ తి నడం వల్ల అత్యధికంగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీల చేతిలో ధర నష్టపోతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా కోపరేటివ్ సొసైటీ, స్వయం సహాయక సం ఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత నెల 25 తేదీన సీపీ ఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టామని మొ క్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రాధాన్యతను తాసిల్దార్ కు మెమోరం డం సమర్పించినట్లు తెలిపారు. సోమవారం మండల ప్రజావాణి గ్రీవెన్స్ లో సైతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అర్జీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కేంద్రా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తక్షణం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు

- **తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్చార్జ్. పగిడిపల్లి వినోద్**



**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలోని స్థానిక రైల్వే గేటు వద్ద అండర్ పాస్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఎన్నో ఏళ్ల కల ఆ కలలను సహకారం చేస్తూ సేతు బంధన్ అనే పథకం ద్వారా ( సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ) సి ఆర్ ఐ ఎఫ్ కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ(మోర్త్ ) ఆమోదం తెలిపి అభివృద్ధి పనులకు 34 కోట్ల రూపాయలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ నిధుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించినందుకు వారికి తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జాగృతి కమిటీ బాధ్యులు కూరపాటి సురేష్ కొల్లా రఘురాం వి.సత్యనారాయణ రెడ్డి దుంపల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీనిధి డిగ్రీ కళాశాల వీడ్కోలు కార్యక్రమం




**మధిర ప్రజా జ్యోతి** స్థానిక రెడ్డి గార్డెన్స్ లో శుక్రవారం శ్రీనిధి డిగ్రీ కళాశాల వీడ్కోలు కార్యక్రమం శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రూ అధ్యక్షతన ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో అతిధులుగా టౌన్ ఎస్సై సవిత రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు తమ ఎన్నుకున్నటు వంటి రంగంలో సంతృప్తి చెంది ఇతరులకు ఆదర్శం గా నిలవాలని, మరియు యువత గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ అరెస్ట్ ల గురించి సవివరముగా తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఎర్రుపాలెం ఎస్ జె కె ఎమ్ కళాశాల అధినేత డి సత్యనారాయణ రెడ్డి శ్రీనిధి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ టి రమేష్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఏవో సాంబ మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ

- **పంపిణీ చేసిన గోవిందాపురం ఎల్ సర్పంచ్ మందా కరుణ**



**బోనకల్, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోనీ గోవిందపురం ఎల్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సర్పంచ్ మందా కరుణ, చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాల దూరంగా ఉన్న పిల్లలకు బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సర్పంచ్ మంద కరుణ అభినందనలు తెలియజేశారు .ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి నారాయణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మధిర స్మశాన వాటికను విజిట్ చేసిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత

- **అధికారులు తో కలిసి హిందూ స్మశాన వాటిక సందర్శన**

మధిర ప్రజా జ్యోతి మధిర లో హిందూ స్మశాన వాటికను అన్నీ సౌకర్యాలుతో ఆధునీకరించడానికి కావలసిన స్థలము, దానిలో ఉండాల్సిన సౌకర్యాలు గురించి అవగాహన కొరకు నేడు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత, DE నరేష్ రెడ్డి, మరియు కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. ఈ స్మశాన వాటికలో ఉన్న నిర్మాణాలు, ఆక్రమణకు గురైన స్థలాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. అత్యాధునిక వసతులతో



హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో వెంటనే ఈరోజు చైర్మన్ సుజాత అధికారులతో కలిసి స్మశాన వాటిక స్థలాన్ని మొత్తం కలియ జుశారు. వినూత్న రీతిలో అనేక రకాల సౌకర్యాలతో ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో నిర్మించాలనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరిక మేరకు స్థల పరిశీలన చేశారు. ఈ సౌకర్యాలకు అనుగుణంగా త్వరలోనే తగు రీతిలో ఏర్పాట్లు చేయటానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.

## రోడ్లు పై కుప్పలు తెప్పలుగా చికెన్ వ్యర్థ పదార్థాలు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుండి మొదలుకొని వెంకటగిరి క్రాస్ రోడ్, మరియు వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి వెంకటగిరి వరకు. వెళ్లే రోడ్డు ఇరువైపులా, మరియు రోడ్డు పక్కన కాలీ ప్లాట్ లో ఇష్టానుసారంగా చికెన్ వ్యర్థ పదార్థాలను వేయడంతో అక్కడకు కుక్కలు గుంపులుగా చేరుకొని, ఈ వ్యర్థ పదార్థాలను రోడ్డుపైకి లాక్కొని రావడంతో ప్రయాణికులకు దుర్వాసనతో పాటు కుక్కల భయానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుపై గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతూ రహదారిపై వచ్చేవారికి ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వాహనం డ్రైవింగ్ చేస్తున్నారు. ద్విచక్ర వాహనాల వెంట మరియు కాలినడకన పోయే వారిపై కుక్కల దాడిలో పలువురు గాయపడ్డ ఘటనలు కూడా ఉన్నాయి. ఇక్కడ చికెన్ వ్యర్థ పదార్థాలు చుట్టుపక్కల చికెన్ దుకాణదారులు పోస్తున్నారా? బయట నుండి వచ్చి పోస్తున్నారా? తెలుసుకొని వారిపై జరిమానా విధిస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు మరియు పలు వాహనదారులు కోరుతున్నారు.

## తిర్లాపురం గ్రామంలో స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించిన చాపలమడుగు గ్రీష్మ

- **అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు**



**చింతకాని ఏప్రిల్ 10ప్రజాజ్యోతి ప్రతినిధి :** చింతకాని మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన చాపల మడుగు సైదులు సుజాత దంపతులు పెద్ద కుమార్తె చాపలమడుగు గ్రీష్మ ఇటీవల స్టాఫ్ నర్స్ ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ దావకానలో స్టాఫ్ నర్స్ ఉద్యోగం సంపాదించినందుకు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... యువతీ యువకులు మంచిగా చదువుకొని మంచిగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించుకొని మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.